మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 23 డిసెంబరు 2023 పేజీలు 8

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బట్టోనీపల్లి తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు 10 గంటల 40 నిమిషాల వరకు ఉపాధ్యాయులు రాక విద్యార్థులు ఉక్కిరి బిక్కిరిగా తరగతి గదిలో కూర్చుని ఉపాధ్యాయుని కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ విషయాన్ని కొల్లూరు క్లస్టర్ హెచ్ఎం రవిశంకర్‌ను వివరణ కోరగా డిసెంబర్ ఎండింగ్ కాబట్టి చాలామంది సెలవులో ఉన్నారు అందువలన ఉపాధ్యాయులు అడ్జస్ట్మెంట్ చేసి పంపిస్తున్నామని అన్నారు అందుకని ఆలస్యమైందని తెలిపారు.వారి సెలవు దినాలు ఎలా వినియోగించుకొవాలో ఉన్న ఆలోచన విద్యార్థులకు చదువు చెప్పేందుకు సిద్ధంగా లేరు అని తెలుస్తుంది.గత కొన్ని రోజుల పాటు ఇలాగే ఉపాధ్యాయుల

మిగతా 2లో

# ఈనెల 29 నాటికి ఎన్నికల ఖర్చుల వివరాలు అందించాలి

## - రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఈనెల 29 నాటికి ఎన్నికల పూర్తి ఖర్చులకు సంబంధించిన వివరాలను అకౌంట్లతో సహా సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు అన్నారు. శుక్రవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు అసెంబ్లీ నియోజక వర్గాల వ్యయ పరిశీలక బృందాలతో అకౌంట్ల సమర్పణ విషయమై సంసిద్ధత సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 29 న అభ్యర్థులు వారి ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను తయారుచేసి ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉన్నందున, ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో వీటిని ఖరారు చేసి ఈసీఐ వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అసెంబ్లీ ఎన్నికలలో పోటి చేసిన అభ్యర్థులందరు ఈనెల 28 వ తేదీ వరకే అన్ని ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను, బిల్లులతో సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థులు వారి ఖర్చుల వివరాలను అకౌంట్లు సమర్పించనట్లయితే 6 సంవత్సరాల వరకు వారు

మిగతా 2లో

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రెవిన్యూ

# అధికారులు పనిచేయాలి

- కుల, ఆదాయ, స్థానికత ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యం తగదు
- తహసిల్దార్లు రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తాసిల్దార్లను రెవిన్యూ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ యంత్రాంగమంతా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ధరణి, రిజిస్ట్రేషన్లు, భూసేకరణ, రెవిన్యూ సమస్యలు తదితర అంశాలపై తాహసిల్దార్లు, డీటీలు రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రెవెన్యూ సంబంధ

మిగతా 2లో

## ప్రజా ప్రతినిధులు, అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి

## - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్:** మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికై మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే వంశీకృష్ణను శాలువాలతో సత్కరించి బొకేలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వంగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం స్వేచ్ఛ ఆత్మగౌరవం అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక విఫలమైందన్నారు. గత 10 సంవత్సరాలలో ఈ ప్రాంతానికి బిఆర్ఎస్ ప్రభుత్వంచేసిందేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే ముందు ప్రజల సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేకపోయేది అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వంగూరు గేటు నుండి వంగూరు వరకు అదేవిధంగా వంగూరు నుండి ఎల్లికల్ వరకు కొండారెడ్డిపల్లి నుండి హాజీపూర్ వరకు డబల్ రోడ్డు వేసున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా మా ముందు ఉంచవచ్చు అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పిటిసి కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో

# క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాల క్రైస్తవ పేద కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ కానుకల కిట్లను శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదగా శుక్రవారం రోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వివిధ గ్రామాలలో ఉన్నటువంటి క్రైస్తవ కుటుంబాల వివరాల గురించి మాకు తెలపాలని అన్నారు. అందరికీ క్రిస్మస్ కానుకలను అందేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తపన ప్రతి పేదోడి గడపగడపకు పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలు చల్లగా ఉండాలని క్రైస్తవ సోదరులు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండేలా ప్రార్థన చేయాలని ఎమ్మెల్యే కోరారు. క్రైస్తవ సోదరులను ప్రతి ఒక్కరినీ గుర్తించి అందరికీ క్రిస్మస్ కానుకలు అందేలా చూడాలని తాసిల్దారును మరియు పాస్టర్లకు తెలపడం జరిగింది. అదేవిధంగా నర్వ మండల కేంద్రంలోని ప్రజలకు ప్రజల పక్షాన, క్రైస్తవ సోదరుల పక్షాన, పాస్టర్ల పక్షాన,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు పక్షాన, కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన మీరందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆశీర్వదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున

మిగతా 2లో

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

(మొదటిపేజీ తరువాయి)

తీరు మారడం లేదు.ఉన్నతాదికారులు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తు న్నారు ఇకనుండి పై అధికారులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ సమయంలో రాకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. పై అధికారులు స్పందించకపోతే నవాబుపేట్ మండలంలోని గ్రామాల ఆద్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మండలంలోని వెంకటాపూర్ తండాలలో మూడు గంటలకే తాళం వేసి పంతులు వెళ్లిపోతున్నారు బడి సమయం వేల పాఠశాలను మూసివేసి ఉపాధ్యాయులు తమ పనుల కోసం పిల్లల భవిష్యత్తును ఆగం చేస్తున్నారు కాబట్టి పై విద్యాఅధికారులు నవాబుపేట్ మండలంలోని పాఠశాలలపై ప్రత్యేకంగా నిగా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈనెల 29 నాటికి ఎన్నికల ఖర్చుల వివరాలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అర్హత ఉండదని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులం దరూ ఫారం 1 నుండి 5 వరకు, అలాగే షెడ్యూల్ 1 నుండి పదం 11 వరకు వారు చేసిన ఖర్చుల వివరాలను అకౌంటులతో సహా సమర్పించాలని కోరారు. మహబూబ్నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీచేసిన అభ్యర్థుల ప్రతినిధులు, నియోజకవర్గం ఎక్సపెండించర్ బృందం హాజరయ్యారు. జిల్లావ్యయ నిర్వహణ నోడల్ అధికారులు, డిసిఓ సుధాకర్, జిల్లా ఆడిటర్ అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ తదితరులు అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల సమర్పణలో సందేహాలను నివృత్తి చేశారు.

## క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

(మొదటిపేజీ తరువాయి)

అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు ఇచ్చినందుకు నా అదృష్టం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జగన్మోహన్ రెడ్డి, ఆర్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివేక్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, ఎస్టిడి రవి, కట్ట రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జెడ్పిటిసి కేవీఎన్ రెడ్డి తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ ఎంపీ ఓ కృష్ణ ఎంఈఓ శంకర్ నాయక్ పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ ఏపీఓ శివ శంకర్ గౌడ్ ఏపిఎం చంద్రయ్య డాక్టర్ శృతి సిహెచ్ఓ సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఎంపీటీసీ రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి యాదగిరిరావు అల్వాల్ రెడ్డి ప్రకాష్ రావు రాజశేఖర్ రెడ్డి పరశురాములు రంగారావుహరీష్ రెడ్డి క్యామ మల్లయ్య మధుకర్ రెడ్డి తిరుమలయ్య శంకర్ యాదవ్ వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి నారాయణ రెడ్డి కడారి వెంకటయ్య ముత్యాల లక్ష్మారెడ్డి పాండు గువ్వ శివ శంకర్ రఫీ జంగయ్య గువ్వశ్రీశైలం మల్లేష్ సైదులు బద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరికోతమిషన్‌లో చిక్కుకొని యువకుడు దుర్మరణం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని వెలగొండ గ్రామం లో శుక్రవారం నాడు వరికోత మిషన్ లో చిక్కుకొని యువకుడు దుర్మరణం చెందాడు. వివరాలలోకి వెళితే పెబ్బేర్ మండల పరిధిలోని జానంపేటకు చెందిన సాయి మరియు నరేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు కలిసి వరికోత మిషన్ నడుపుకుంటూ జీవనం కోసాగిస్తున్నారు. అయితే శుక్రవారం నాడు చిన్నంబావి మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన ఓ రైతు వరి పైరు కోయడానికి వచ్చారు. ఈ సందర్భంగా మిషన్ లో సమస్య తలెత్తగా కోతకోసే కట్టర్ భాగం పైకి ఎత్తి దాని క్రింద పనిచేస్తుండగా అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు కట్టర్ క్రిందికి పడగా దాని క్రింద ఇరుక్కుపోయి నరేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి కి గురయ్యారు. మరణించిన వ్యక్తికి గత సంవత్సరమే పెళ్లి జరిగింది. కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## డోలారోహణ వేడుకల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో భాం తీ రఘు దంపతుల కూతురి వేడుకల్లో డోలారోహణ వేడుకల్లో హాజరైన దేవరకద్ర వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, బుచ్చిరెడ్డి సాంబశివుడు, శివ, శాంతి, రవి, చంద్రబాబు ,చందు మన్యం, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తులపై వెంటనే పరిషార చర్యలు చేపట్టాలన్నారు. ధరణి, టీఎం-33 ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ ఉన్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిషరించాలని సూచించారు. జీఎల్ఎం సక్సేషన్, మ్యుటేషన్ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. ఫైళ్లను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో భద్రపరచాలన్నారు. భూముల సర్వే వచ్చిన దరఖాస్తులను సర్వే, విచారణలు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు పట్టాల జారీకి చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిషరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. చెకులు సిద్ధంగా ఉన్నచోట వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. కోర్టు కేసుల విషయంలో టైం బాండ్, డైరెక్షన్లపై వెంటనే చర్య లు తీసుకోవాలని అన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికై తాహసిల్దార్ ల వద్దకు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించకుండా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం పట్ల కలెక్టర్ అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. తన లాగిన్లు నేటి వరకు 1000 ధరణి ఫిర్యాదులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వాటిలో కూడా తను పరిష్కరించాల్సినవి కేవలం 500 మాత్రమే ఉన్నాయని తాహసిల్దార్ల వద్దనే దరఖాస్తుల పెండింగ్ సమస్యలు అధికంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. పోలీస్ ఉద్యోగాల దరఖాస్తులో భాగంగా స్థానికత, కుల, ఆదాయ మరియు ఇతరాత్ర ధ్రువపత్రాల జారీలో అలసత్వం ప్రదర్శించరాదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు తమ బాధ్యతలను ఇతరులకు మార్గదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాహసిల్దార్ల విజయవంతంగా తమ విధులను నిర్వహించారని కలెక్టర్ అభినందిస్తూ, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కూడా మరింత స్ఫూర్తితో నిర్వహించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అత్యంత జాగ్రత్తగా అధికారులు ప్రదర్శించాలని సూచించారు. అంతకుముందు ధరణి ఫిర్యాదుల పరిష్కరణకై ఆన్లైన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమస్యల పరిష్కారాల పై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ ఆర్డిఓ రామ్ రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో ఈడియం నరేష్, ధరణి ఆపరేటర్ సంపత్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఈ విభాగం సూపర్డెంట్ కార్తీక్ కుమార్,డిటి బాలరాజ్, ఎన్ఐసి మేనేజర్ హర్షత్, తాసిల్దారులు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే రైతులకు రుణమాఫీ డబ్బులు అందించాలి



**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా వ్యవసాయ జిల్లా అధికారి డి ఈ ఓ జాన్ సుధాకర్ కి భారతీయ కిసాన్ సంగ్ తరఫున ప్రస్తుతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారము రైతులకు రుణమాఫీ కింద గత ప్రభుత్వము డబ్బులు జమ చేయడం జరిగినది ఎన్నికల తర్వాత అందరికీ రుణమాఫీ అవుతుందని ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు ప్రకటించడం జరిగింది.ప్రస్తుతము చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదు అదేవిధంగా ఎంతో మంది సన్నకారా రైతులు ఆశలు పెట్టుకున్న బ్యాంకులు అకౌంట్లు మారిపోయేవి కాబట్టి రైతు రుణ మాఫీ డబ్బులు ప్రజలకి వాపస్ పోవడం జరిగింది కొత్త అకౌంట్ లో త్వరలో జమ అవుతారని సమాధానం ఇస్తున్నారు గత ప్రభుత్వము రైతులకు రుణమాఫీ అయినట్లు ఫోన్ నంబర్లకు మెసేజ్లు పంపించడం జరిగింది డబ్బులు అకౌంట్లో పడతావని వస్తావని ఆశిస్తున్నారు కానీ ఇంతవరకు 15 రోజులైనా ఎలాంటి డబ్బులు పడనందున బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు ప్రస్తుతము రుణమాఫీ అయితే కొత్త రుణాలు తీసుకోవాలి మళ్లీ పంటలకు పెట్టుబడి పెట్టి సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు రైతులకు ఇటు బ్యాంకులో రెన్యువల్ కాక కొత్త రుణాలు పొందలేక బ్యాంక్ అధికారులతో మొండిబకాయల పాలవుతున్నారు ధైర్యంగా బ్యాంకులో రుణం కోరితే పాత రుణం కట్టిన ఉత్తర్వులు దొరుకుతుందని అధికారులు తెలుపుతున్నారు కావున వెంటనే ప్రభుత్వము రైతులకు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు అదేవిధంగా 12 తారీకు నుండి రుణమాఫీ డబ్బులు బ్యాంకులో అకౌంట్ లో పడతావని ఎదురు చూస్తున్న చాలామందికి ఇంకా పడలేకపోతున్న సందర్భంగా సాగుకు పెట్టుబడి సాయం పొందలేకపోతున్నారు ప్రస్తుతం వరి పంటలు పండించే రైతులకు చాలా ఇబ్బందిగా మారుతున్నది ఇట్టి విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గారి దృష్టికి తీసుకురావడం జరిగినది ప్రభుత్వం మారినందున కొన్ని దినాల్లో అన్ని విధాల రైతులకు సహాయ సహకారాలు అందుతాయని సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్. మండల ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడుగు తదితరులు పాల్గొని వినతి పత్రం అందించడం జరిగినది.

## మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పీవీ రావుకు ఘన నివాళులు





**పాలమూరు మేజర్ న్యూస్ :** మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పీవీ రావు గారి 18 వ వర్ధంతిని పురస్కరించుకొని మాలమహానాడు, తెలంగాణ మాలమహానాడు సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌ రస్తా,, అంబేద్కర్ చౌరస్తా లలో శుక్రవారం పీవీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీలు అందరూ కలిసి ఉండాలని రాజ్యాధికారం సాధించాలని సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ జరగకుండా కేసు వేసి ఎస్సీ వర్గీకరణను జరగకుండా చేయించి న మహానుభావులని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగ అయి ఉండి కూడా మాలల కోసం మాలల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప యోధుడన్నారు. ఎడ్ల కృష్ణయ్య, మిట్టమీది బాలరాజ్, డబ్బా రాములు,బ్యాగరి శ్రీనివాసులు, మంత్రి నర్సింహయ్య, మంత్రి చెన్నకేశవులు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు రఘునాథ్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన విశిష్టతను గురించి తెలిపారు. జీసస్ బోధనలు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. అదేవిధంగా క్రిస్మస్ వేడుకల అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చర్చ్ పాస్టర్ సువార్త రాజు ,కొండన్న, బాలయ్య, జయరాజ్, కమిటీ చైర్మన్లు లాభాన్, కృపాదానం, బాలరాజ్, మరియు గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ రాజు మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీధర్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ శుక్రవారం గ్రామంలో పర్యటించారు గతంలో గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించిన వాటికి బిల్లులు రాలేదు అందులో భాగంగానే ఏయే స్టేజిలో నిర్మించారో వాటి వివరాలు తీసుకొని వాటికి బిల్లులు చెల్లిస్తామన్నారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు, పిల్డు అసిస్టెంట్ మాణిక్యప్ప లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జానపద నృత్యంలో ప్రతిభ కనబరిచిన అభినయ శ్రీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన సావిత్రిబాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయ యువజన ఉత్సవంలో జానపద నృత్యం, పెయింటింగ్, పాటలు పాడటం, వ్యక్తిత్వ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో మొదటి బహుమతి అందుకోవడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, అభినయ శ్రీ ని కళాశాల తరఫున అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు.


## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కు చెందిన పోలా అశోక్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా సుభాష్ నగర్ కాలనీకి చెందిన నవాజ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, శుక్రవారం విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక ఎస్సై రమేష్ ను కోరారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు, ఆయన వెంట కౌన్సిలర్ ఎజస్, నాయకులు చిన్న, రామరాజు, మబ్బు సాయిలు, సోఫి, సాబేర్, రమేష్, శ్రీకాంత్, సంతు యాదవ్, నవీన్, తదితరులు ఉన్నారు.

# నిబంధనల మేరకే మీసేవ కేంద్రాలు పని చేయాలి

**- తహసిల్దార్ సి.కృష్ణయ్య**





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే వివిధ ధృవపత్రాలను అందజేయాలని తహసిల్దార్ కృష్ణయ్య మీసేవ కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో మీసేవ కేంద్ర నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కోవిడ్ మరల వచ్చే ప్రమాదం ఉందని మీ సేవ కేంద్రాల వద్ద గుంపులుగా అర్జీ దారులను ఉంచుకోరాదని ఆయన సూచించారు.మీసేవకు వచ్చే అర్జీదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ధ్రువపత్రాలకు తీసుకునే ధరల పట్టికను బహిరంగంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.కుల, ఆదాయ, స్థానిక ధ్రువపత్రాలను మీసేవ నిర్వాహకుల వద్ద ఉంచుకొని అట్టి దృపత్రాలను కార్యాలయంలో అందజేసి, మరల అర్జీదారుల కు ధ్రువపత్రాలను మీ సేవ కేంద్రాల వద్ద అందజేయాలన్నారు.ఏ అర్జీదారును తమ కార్యాలయానికి పంపరాదని ఆయన తెలిపారు. నేడు ఎమ్మెల్యే చే క్రిస్మస్ కానుకల పంపిణీ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలను అందజేస్తుంది ఈ క్రిస్మస్ కానుకలను శనివారం మండల కేంద్రంలోని స్థానిక యం.యస్. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు క్రిస్మస్ కానుకలతో పాటు క్రిస్మస్ విందును కూడా ఏర్పాటు చేశామని క్రైస్తవ సోదరులు హాజరుకావాలని ఆయన కోరారు.

# క్రికెట్‌లో యువత తమ ప్రతిబాపాటవాలు చాటాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్**
**- వనపర్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీ-20 టెన్నిస్ ( క్రికెట్)బాల్ టోర్నమెంట్**
**- ఆటలను ప్రారంభించిన సతీష్, చీర్ల చందర్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రికెట్ పోటీల్లో యువత తమ ప్రతిభాపాట వాలను చాటాలని వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా మైదానంలో వనపర్తి జిల్లా స్థాయి టీ–20 టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ను సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌లు ప్రారంభించారు. 7రోజులు జరిగే ఈ పోటీలో 40టీమ్ లు పాల్గొంటాయి. అసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో



అత్యంత ఖరీదైనా ఆట క్రికెట్ అన్నారు. ఆటలో పాల్గొనే క్రీడాకారులు స్నేహ భావంతో ఆడాలన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ లో క్రీడాకారులు తమ వ్యక్తిగత ప్రతిభా చాట వచ్చన్నారు. అదే విధంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడ ల్లో రాణించాలన్నారు. గెలుపు, ఓటమీలను క్రీడాకారులు సహజంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేశ్, సుమిత్ర యాదగిరి, జయసుధ మధు గౌడ్, చీర్ల సత్యం, విభూతి నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సుక్కరాజు, తిరుపతయ్య, ఆర్ బి రవి సాగర్, ఎంఎ లతీఫ్, అస్లం, మసూర్, అలీ, నరేష్ సాగర్, ఈశ్వర్ గౌడ్, కార్తీక్, అల్తా నాసిర్, హమీద్ ,మెట్రో బాబ్జి, రంగం రమేష్, పజాల్, రఘు యాదవ్, కంచరవి, జంగిడి రాజు, నరేష్ కుమార్,

# కాకతీయ పాఠశాలలో బాలల రక్షణ అవగాహన కార్యక్రమంను నిర్వహించిన చైల్డ్ వెల్ఫేర్ విభాగం సభ్యులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల నందు పిల్లల రక్షణ అవగాహన కార్యక్రమంను అధికారులు ప్రకాష్ , కళావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలని హాని నుండి రక్షించడం వారి హక్కులు గౌరవించడం వ్యక్తులు సంస్థలు ప్రభుత్వాల బాధ్యత పిల్లలు ఎదగడానికి అభివృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణంలో అందించడం లైంగిక వేధింపులు లేదా దోపిడీకి గురైన బాల బాలికలు అక్రమ రవాణాలో వాళ్ల బాలికలు తల్లిదండ్రుల పిల్లల అపహరణాలతో సహా కస్టడీ వివాదాల వల్ల ప్రభావితమైన పిల్లలు వదిలివేసిన పిల్లలు వలసలు వెళ్లే పరిస్థితిలో పిల్లలు విచారణలో శారీర భా వం లైంగిక వేధింపులు నుండి వారి రక్షించడం వారి ప్రాథమిక అవసరాన్ని తీర్చడానికి విద్య ఆరోగ్య సంరక్షణ వనరుల ప్రాధాన్యత కలిగి ఉండేలా చూసుకోవడం వివిధ అంశాలను గూర్చి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన నవాజ్ అనే వ్యక్తిగురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి శుక్రవారం మృతుని నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యం కల్పించారు, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 5వేల రూపాయల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో నవాజ్ మృతి చెందడం కుటుంబానికి తీరనిలోటన్నారు, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు, చేతికొచ్చిన కొడుకు మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందించిన ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం తిలక్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మణా చారికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన ఒక లక్ష ఎల్ ఓ సి చెక్కును శుక్రవారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ బాధితుడు లక్షణాచారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, జంగయ్య యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, నాని యాదవ్, శ్రీకాంత్, రమకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చెక్ డ్యాం భూమిపూజలో పాల్గొన్న తిరుపతి రెడ్డీ



**మద్దూరు మేజర్‌న్యూస్:** కొడంగల్ నియోజ వర్గంలోని శుక్రవారం రోజు ఎనుముల తిరుపతి రెడ్డి పాలు వివాహ వేడుకల్లో పాల్గొనీ మద్దూరు లో పల్లె గడ్డ దగ్గర వీరభద్ర స్వామికి పూజలు చేసి అనంతరం రెండున్నర కోట్ల నిధులతో నిర్మించనున్న చెక్ డ్యాం భూమీ పుజలో పాల్గోన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ స్ సి చెక్ర దరామ్, ఈఈ జోషమ్, డిఈ శ్రీనివాసులు, నాయకులు జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి ఎంపీపీ విజయలక్ష్మి , సంజీవ్, మండల పార్టీ అధ్యక్షుడు జీ,నర్సింలు, రమేశ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నిడ్జింత, విజయ్, శివరాజ్, రవికుమార్, కే నర్సింహులు, యంపీటీసీ వెంకటయ్య, పల్లేగడ్డ వెంకటయ్య వివిధ గ్రామ సర్పంచులు మద్దూర్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ - గంగుల హరీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్టు డాక్టర్ మోపతయ్యకు కేటాయించాలి : మాదిగ దండోరా నాయకులు డిమాండ్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ డాక్టర్ మోపతయ్యకు కేటాయించాలని మండల కేంద్రమైన ఉప్పునుంతలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన మాదిగ దండోరా నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరి డాక్టర్ వంశీకృష్ణ గెలుపుకు ముఖ్యపాత్ర పోషించి గెలుపుకు కృషి చేసిన గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఎంతో సౌమ్యునుడు అన్ని వర్గాల ప్రజలన తో సంబంధాలు కలిగి ఉన్న ప్రజా సంక్షేమమే పరమావధిగా భావిస్తూ ముందుకు వెళుతున్న మంచి నాయకుడు మోపతయ్యకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కాశన్న బాలస్వామి తిరుపతయ్య శ్రీశైలం నాయకులు కాంగ్రెస్ అధిష్టానని కోరారు.

# పది పడకల ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఆసుపత్రి నిర్మాణ దాత డాక్టర్ సురేఖమ్మ



అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభిస్తున్న అజయ్ అరుణ్



రేమొద్దులలో 10 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ సురేఖమ్మ

**పానగల్, మేజర్‌న్యూస్:** రేమొద్దుల గ్రామంలో తన తల్లి అగుసాల లక్ష్మీ దేవి జ్ఞాపకార్థం నిర్మించిన పది పడకల ఆసుపత్రిని గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ సురేఖమ్మ కోరారు. అగుసాల లక్ష్మీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన హెల్త్ వెల్నెస్ సెంటర్ ను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వాహకురాలు డాక్టర్ సురేఖమ్మ ఆమె భర్త జఫ్రి, కుమారులు అజయ్ అరుణ్ లు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సమావేశంలో డాక్టర్ సురేఖమ్మ రేమద్దుల గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తన తల్లి లక్ష్మీదేవి ఎంతో కష్టపడి తనను డాక్టర్ ను చేసిందని ఆమె జ్ఞాపకార్థం తన తల్లి పుట్టిన రేమద్దుల గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని అగుసాల లక్ష్మీదేవి ఫౌండేషన్ ను ఇచ్చినట్టు తెలిపారు. 2012 సంవత్సరంలో రేమద్దుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు అదనపు తరగతి గదులను నిర్మించినట్లు గుర్తు చేశారు. మంచి లక్షయంతో ఏర్పాటు చేసిన హెల్త్ వెల్నెస్ సెంటర్ ను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఆసుపత్రి నిర్మాణం కోసం తన భర్త జఫ్రి సంపూర్ణ సహకారం అందించాలని తెలిపారు, అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు రోగులు వెళ్లేందుకు వీలుగా తన ఇద్దరు కుమారులు మరి సొంత డబ్బులతో అంబులెన్స్ వాహనాన్ని కొనివ్వడం జరిగిందని తెలిపారు. పది పడకల ఆసుపత్రికి డాక్టర్ తో పాటు స్టాఫ్ ను కేటాయించాలని ఇదివరకే కలెక్టర్ ను కలిసి కోరడం జరిగిందని వివరించారు. తాము నిర్మించిన ఆసుపత్రిని ప్రభుత్వానికి అందజేస్తిన్నట్లు తెలిపారు, ఆస్పత్రిలో ప్రభుత్వపరంగా వైద్య సేవలు అందుతాయని ఆమె వివరించారు, అంతకుముందు గ్రామ సర్పంచ్ మోటూరి మంజుల తిరుపతయ్య మాట్లాడుతూ రేమద్దుల గ్రామం పై ప్రత్యేక అభిమానంతో పాఠశాల తరగతి గదులతో పాటు ప్రస్తుతం పది పడకల ఆసుపత్రిని నిర్మించి ఇచ్చిన డాక్టర్ సురేఖమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామం పై ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు, కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ చిరంజీవి, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పానగల్ ప్రాథమిక పాఠశాల పరిశీలన



**పానగల్ (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతన్ని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ధారాళంగా చదివిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అలివేలు, సీఆర్పీ గోవింద్, ఐఈఆర్పీ కేశవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీ రామచంద్ర మూర్తి స్వామి ఆశీర్వాద అక్షింతలు గ్రామ గ్రామానికి వితరణ







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలం లోని చెన్నకేశవ స్వామి గుడి ఆవరణలో అన్ని గ్రామాలకు అయోధ్య శ్రీ రామచంద్ర మూర్తి స్వామి ఆశీర్వాద అక్షింతలు అన్ని గ్రామ దేవాలయ కమిటీలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జన్మించిన శ్రీరాముడి రామ మందిరం 2024 సంవత్సరం జనవరి 22న ప్రాణ ప్రతిష్ట చేయుచున్న శుభ సందర్భంగా వేదమంత్రాలతో పూజించిన అక్షింతలు శ్రీరామ తీర్థ ట్రస్టు వారు దేశవ్యాప్తంగా వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. జనవరి ఒకటి నుండి గడపగడపకు శ్రీరామచంద్రమూర్తి స్వామి అక్షింతలు అందజేయబడతాయి అని శ్రీ చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరిగిన అక్రమ బిల్లులు, నిధుల దుర్వినియోగంపై శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి, ఉదయ్ కుమార్ కు, వార్డు సభ్యులు బాల కిష్ట, ఆనంద్ గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పెట్టడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో గ్రామస్తులు బాలస్వామి,శ్రీను, జంగిర్, కిష్టయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## పేదరికం విద్యకు అడ్డుకాకూడదు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదరికం విద్యకు అడ్డుకాకూడదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాల, కాంప్లెక్స్ స్థాయి గణితమేల కార్యక్రమంలో పాల్గొని రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో ఒక లక్ష్యం ఎంచుకొని చదవాలని సూచించారు, ఇష్టపడి కష్టపడి చదివితే జీవితంలో సాధించలేనిది ఏమి ఉండదని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు, గణితమేళాలో విజేతలైన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్, గ్రామ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకటరమణ, తెలంగాణ క్లాస్మేట్ క్లబ్ కార్యదర్శి శ్రీ కల్మిచర్ల రమేష్, ఎంఈఓ బాసు నాయక్, మండల నోడల్ ఆఫీసర్ బాలు, గ్రామ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, రామ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు, శ్యామలాదేవి, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## విశాల దృక్పథం, మానవత్వం చాటుకున్న సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వీధిలో ఒక పేద ముస్లిం మహిళ ముంతాజ్ బేగం గురువారం అనారోగ్యంతో మరణించడంతో, పేద కుటుంబం కావడంతో మరికల్ పట్టణానికి చెందిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఎస్ సూర్య మోహన్ రెడ్డి స్పందించి శుక్రవారం ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు కావడం, పేద కుటుంబం అయినందుకు ఆ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, పి.రాఘవేందర్, హనుమంతు రెడ్డి, కాటేకొండ ఆంజనేయులు, సత్యం, రాము, ఆనంద్, గంగిరెడ్డి, చాంద్ పాషా, అల్లం భక్షు తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాస తీర్మానంను ఉపసంహరించుకున్న ఇద్దరు ఎంపిటిసీలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నియోజవర్గ పరిధిలోని తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ పై ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆర్డీవో సూరజ్ కుమార్ కు ఎంపిటిసి సభ్యులు వినతిపత్రం అందించిన విషయం తెలిసిందే, తలకొండపల్లి మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా, అందులో మెజార్టీ ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆర్డిఓ కు పత్రాన్ని అందించారు. అవిశ్వాసానికి మద్దతు ఇచ్చిన ఏడుగురులో చౌదర్పల్లి ఎంపిటిసి సభ్యురాలు మాడుగుల పెంటమ్మ, తలకొండపల్లి ఎంపిటిసి సభ్యురాలు పెరుమళ్ళ హేమ రాజు ఆర్డివో ముందు తమ మద్దతును ఉపసహరించుకున్నారు. దీంతో అవిశ్వాస తీర్మానానికి సరిపడా మెజార్టీ తగ్గిపోవడం విశేషం.

## పురుగు మందు తాగి వ్యక్తి మృతి



**నవాబ్‌పేటమేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కామారం గ్రామానికి చెందిన సూర్య నారాయణ భార్యతో గొడవ పడి తన మాట వినడం లేదని క్షణికావేశంలో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. ఈ సంఘటన వివరాలు అతని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఆనంద్ తెలిపారు.

# వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన సిబ్బంది

## - ప్రత్యేకంగా విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల ఎస్ఓ



**అలంపూర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో అనేకమంది విద్యార్థులను వివిధ పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులు సిబ్బంది ఎంతో గొప్పగా సమ సమాజంలో తమ పాఠశాలలకు మంచి మార్కులు నెలకొల్పాలన సిద్ధాంతం నెలకొల్పడంతో ప్రభుత్వ పాఠశాలలోనే ప్రత్యేక విద్యార్థి చదివి మంచి ఉన్నత స్థాయిలో తమ యొక్క సామర్థ్యా న్ని సమానత్వాన్ని చదువులో వెలికి తీయాలని సిద్ధాంతం ఆయా పాఠశాలలకు చెందిన సిబ్బంది ఉన్నారు అందులో భాగంగా ప్రత్యేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన సందర్భంలో ప్రత్యేక చదువులో భాగంగా ఎంతో ప్రాముఖ్యతతో మా యొక్క విద్యార్థులు మంచి నైపుణ్యతతో క్రమశిక్షణతో విద్య నేర్చుకొని క్రమశిక్షణతో అన్ని భాగాలలో అటు చదువుతోపాటు ఇటు క్రీడలలో కూడా విద్యార్థినీలు










ప్రత్యేకంగా పురుషుల విద్యార్థులతోపాటు మేము సైతం అంటూ చదువులతో పాటు క్రీడలను కూడా అందరి ఆదరాభిమానాలు పొందుతామని ప్రత్యేకంగా ముందుకు దూసుకు వెళ్తున్న విద్యార్థినిలు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తున్న నేటి తరానికి చెందిన విద్యార్థినీల ప్రత్యేకంగా అందిస్తున్న పాఠశాలలకు ఒక నిదర్శనం. జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ నియోజకవర్గ కేంద్రంలో అల్లంపూర్ మండలంలోని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలు గత కొన్ని సంవత్సరాలుగా అల్లంపూర్ నియోజకవర్గం కేంద్రానికి సంబంధించిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బందికి అనేక గుర్తింపులు తెస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా అల్లంపూర్ కేజీబీవీ పాఠశాల ఎస్ఓ కృష్ణవేణి పలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థినిలకు సిబ్బందితోపాటు అనేక సందర్భాలలో వారిని అభినందించినారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలు పలు సంబరాలు చేసుకున్నారు. డ్రాయింగ్ పోటీలు వ్యాసరచన పోటీలు, ఉపన్యాసన పోటీలు, నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ పోటీలలో గణితం శ్రీనివాస రామానుజన్ జయంతి గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజితా దేవి, కుసుమ, శకుంతల, శశిరేఖ ఫరీదా బేగం, అలివేలు, కామేశ్వరి, కుసుమ, సుకన్య, పుష్పలత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామీకం

## - నిరసన ప్రదర్శనలో వామపక్షాలు



**పాలమూరు మేజర్‌న్యూస్:** పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామికమని సీపీఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంత నాయకులు ఏ రాములు, బాలకిషన్ సిహెచ్ రామచందర్ అన్నారు. శుక్రవారం దేశవ్యాప్తంగా ఇండియా కూటమి పిలుపులో భాగంగా తెలంగాణ చౌరస్తాలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దుష్ట విధానాలు అవలంబిస్తుందన్నారు. ఎంపీలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి వారి గొంతు నోకడం దుర్మార్గమన్నారు. బిజెపి ఎంపీ పాసుతో పార్లమెంట్ హాల్లో జొరబడి నిరుద్యోగము ధరల పెంపుపై మాట్లాడిన వారిపై యువకుల దాడి ఘటన పార్లమెంటును కుదిపేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. దానికి బాధ్యత వహించి హెూంమినిస్టర్ రాజీనామా చేయాలని వాస్తవ ఘటనలు పార్లమెంటుకు వివరించాలని అడిగిన ఎంపీలను సస్పెండ్ చేయడం అంటే దేశ భద్రతను గాలికి వదిలేయడమే అన్నారు. పార్లమెంటుకు కూడా రక్షణ లేకుండా అభద్రత భావాల్లోకి బిజెపి నెట్టిందన్నారు. మోడీ అమిత్ షా నిర్ణయలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని. ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టి లౌకిక విధానాలను వెనక్కి నెట్టి, దేశ చరిత్రను ఆశాస్త్రీయంగా తిరగరాయడమే అన్నారు. మతోన్మాదం పెంచిఅమాయకులను బలి తీసుకున్నారని తదితర అప్రజా స్వామికి చర్యలు తీసుకుంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్ కుమార్, ప్రశాంతు, ఖయ్యూం, గౌస్ బాయ్, దిప్లనాయక్, సత్యయ్య వరద గాలెన్న, సిపిఐ నాయకులు పరమేశ్వర్ గౌడ్ ,సురేష్, నరసింహులు, రాజు నాయక్, ఆంజనేయులు, సిపిఐ ఎంఎల్ ప్రజా పంత నాయకులు వెంకటేష్, దేవదానం, గణేష్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్లు తొలగించాలి -చౌడూర్ గ్రామ రైతులు, ప్రజలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్లు తొలగించాలి అని ఆ గ్రామ రైతులు ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 352, 353, 354, సర్వే నంబర్ చౌడూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ ద్వారా చుట్టూ ఉన్న రైతులకు జీవరాశులకు గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడితుందని ప్రాణహాని ఉందని అన్నారు.దీంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం సంబంధించిన అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఎన్ ఓ సీ ఎలా ఇస్తారని కొందరు నాయకులు అధికారులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు.క్రషర్ మిషన్ తొలగించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.భారీ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకి మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మహబూబ్నగర్ డిసిసి ఉపాధ్యక్షులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ మరియు మహబూబ్నగర్ డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్ కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానించడం జరిగింది.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటికల మండలం ఎర్రవల్లి మండలాలలో శుక్రవారం సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం. శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్. బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. మరియు వివిధ పాఠశాలల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే జరుపుకున్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలుమాట్లాడుతూ. 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరు. అతి అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు. 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా పేరు సంపాందించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. తమిళనాడులో ఈరోడ్‌లోని ఓ నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు 1887 డిసెంబరు 22 న రామానుజన్ జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు. జీఎస్ కార్ రచించిన సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మ్యాథ్‌మెటిక్స్ అనే పుస్తకం శ్రీనివాస రామానుజన్‌లోని ప్రతిభను బయటకు తీసుకొచ్చింది. ఆ పుస్తకంలో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ లాంటి విషయాలకు సంబంధించిన 6165 సిద్ధాంతాలను నిరూపించడానికి పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం నానా తంటాలు పడేవారు. అయితే వారు అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎలాంటి పుస్తకాల సహాయం లేకుండా అలవోకగా పరిష్కరించేవాడు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు. తిమ్మప్ప. ఎండి బషీర్. కృష్ణారెడ్డి. లక్ష్మీనారాయణ. తిరుమలేష్. నాగరాజ్. మహేష్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్‌న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామానుజన్ 136వ జయంతి సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి మాట్లాడారు. గణిత శాస్త్రం పై శ్రీరామానుజన్ చేసిన కృషి, గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరికి లెక్కలు నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు వెంకటేష్, వెంకట్ రెడ్డి, సువర్ణ, బాల నాగరాజు, ఆనంద్, విజయ్ కుమార్,మురళి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల,మేజర్ న్యూస్ :** గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణిత ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి మరియు లక్ష్మణ్ రావు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గణితంలో వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులను ఐదు గ్రూపులుగా చేసి గణిత క్విజ్ పోటీని నిర్వహింపజేశారు. పోటీలో ఎం పూజ,సమీరా గ్రూప్ ప్రథమ స్థానంలో, టి అరవింద్ గ్రూప్ ద్వితీయ స్థానంలో శ్రీశాంత్ గ్రూప్ తృతీయ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రములను అందజేశారు. ఈ కార్యక్రమం అంతా గణిత ఉపాధ్యాయులు శ్రీ హనుమంత్ రెడ్డి శ్రీ లక్ష్మారావు పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాసమూర్తి, సత్యనారాయణ, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, కమలేకర్ నాగేశ్వర్ రావు అజీమ్ విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని కేతపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీ రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని టిఎల్ఎం మేలా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో శ్రీ రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టిఎల్ఎం మేళాను ప్రారంభించారు. పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు గణిత ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్బిఐ మేనేజర్ పవన్ కుమార్ హాజరై టిఎల్ఎం మేళాలో విద్యార్థుల ప్రదర్శనను తిలకించి పలువురు విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో నిర్వహించిన టి.ఎల్.ఎమ్ మేళాను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు తిలకించారు. అనంతరం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉపన్యాస వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల, విద్యా కమిటీ చైర్మన్ మల్లేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలంకేంద్రంలోని యం,పి,యూ,పి యస్,నిడుగుర్తి పాఠశాలలో గణిత దినోత్సవము సందర్భంగా విద్యార్థులు























నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఆలోచింపచేసేలా, ఆకట్టుకునేలా ఉన్నాయి. మెమరీ టెస్ట్, వివిధ పజిల్స్, ఉపన్యాసాలు, గణితం గొప్పతనం తెలిపే పాటలతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ రామానుజన్ గారు గణితం కి చేసిన కృషిని, వారు రాసిన తీయారిలని, 1729 నంబర్ ప్రాశస్త్యాన్ని వివరించారు. మానవ దైన్యందిన జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యత ను, తరగతి గది లో విద్యార్థులకు సాధారణంగా గణితం పై ఉండే భయంను ఇష్టంగా మార్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**లింగాల, మేజర్ న్యూస్ :** గణితం అంటేనే కఠినమైనదిగా విద్యార్థులు భావిస్తారె కానీ సూత్రాలు, నిర్వచనాలు తెలిస్తే దీన్నంతా సులభమైనది మరొకటి లేదని, మూలాలు తెలుసుకొని లెక్కల్లో పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయులు గణేష్ విద్యార్థులకు సూచించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని శాయిన్ పేట ప్రాథమికోన్నత పాఠశాలలో గణితం ముగ్గుల పోటీలు, విద్యార్థుల గణిత ఆకృతుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్య సాధించిన శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థులలో గణితం పై ఉన్న ఆందోళనను తొలగించి గణితంలో మేలుకోవాలని నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రం పట్ల చేసిన సేవను కొనియాడారు. ఆయన చేసిన పరిశోధనలకు సంబంధించిన విషయాలను వివరించారు. గణిత సింబల్స్ మీద అవగాహన కల్పించారు. గణిత ముగ్గులు, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం గణేష్, చందు నాయక్ నాగేశ్వరి బాయ్ మౌనిక పాల్గొన్నారు. అదేవిధంగా లింగాల, అంబటిపల్లి హైస్కూల్లో కూడా గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు శేఖర్, తాహేర్ పాష కొనియాడారు. గణిత క్విజ్, గణిత మేళా ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకల ను శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల గణిత శాస్త్ర విభాగం, ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. అందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులు అంజయ్య మెండే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాభి, అధ్యాపకులు వనిత, రామకృష్ణ, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు భారతదేశానికి ఘన కీర్తి తెచ్చిపెట్టిన ప్రఖ్యాత గణిత శాస్త్ర దిగ్గజాల సరసన చేరిన అపర మేధావి శ్రీనివాస రామానుజన్ అయ్యర్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత జాతీయ గణిత దినోత్సవ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్ లో జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల ఏ. జి.ఎం.సి . యన్. రాముడు అధ్యక్షుతన నిర్వహించడం జరిగింది. ముందుగా అధ్యాపకులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులనుదేశించి శ్రీనివాస రామానుజన్ తన మేదో సంపతితో ప్రపంచ గణిత శాస్త్రవేత్తలలో ఒకరిగా నిలిచి భారత కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలపడం జరిగినది. ఈనాటి విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని నేటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ అధ్యాపకులు విద్యార్థుల ను ఉద్దేశించి ప్రశాంగించారు. ముందుగా విద్యార్థులు శ్రీనివాస రామానూజన్ గురించి మాటలు, పాటల రూపం లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మదన్ మోహన్, సృజన, సుధారాని, డి. రాజు, రామాచంద్రయ్య, రఘువీర్ కుమార్, వెంకట రాణి,వేణు గోపాల్, ఎం. రాముడు నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీనివాసులు, షేక్షవాలి, తిరుపతన్న విద్యార్థులు పాల్గొన్నారు.

**అయిజ మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శుక్రవారం అలంపూర్ నియోజకవర్గం లో అయిజ మున్సిపాలిటీ లో అక్షర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామానుజం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యు.మహేందర్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ అపార గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు,వారు ప్రపంచానికి ఆర్జిబ్రా,నంబర్ థీయిరి,మాక్ థిటా ఫంక్షన్ మొదలగువాటిని కనుగొని క్యాన్సర్ నివారణకు మందును కనుగొనుటకు దోహదం చేశారని విద్యార్థులకు తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ 15 ఏళ్ళ వయస్సు లోనే పెద్ద ప్రొఫెసర్లకే సాధ్యంకాని ఆల్జీబ్రా, అనలైటికల్ జామెట్రి సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాలు లేకుండా కనుగొన్నారని ప్రిన్సిపల్ గుర్తు చేశారు. పాఠశాలలో గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినులు కృత్యా లు తయారు చేసి ప్రదర్శించారు. కూడికలు, తీసివేతలు సులభంగా అర్థమయ్యే రీతిలో చిన్న నాటిక ద్వారా వివరించారు. అనంతరం, పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువా వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్, ప్రతాప్,మాధవి,ఉపాధ్యాయులు మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గణిత శాస్త్ర రామానుజన్ జయంతిని శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్రిజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గణిత శాసన ఉపాధ్యాయి రాలు సునీతా దేవి రాములు యాదవ్ తో పాటు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి హమీద్ గుణవతి మదన్మోహన్ రాజు యాదగిరి వెంకటేష్ పరమేశ్వర చారి వెంకటేశ్వర శెట్టి ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన నవాజ్ (25) తన అత్తగారింటికి జడ్చర్లకు బైక్ పై వెళ్లి తిరిగి చీకటి పడ్డాక కల్వకుర్తికి వస్తుండగా మార్చాల సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో కింద పడి ఉన్నాడు, అదే సమయంలో కల్వకుర్తిలో పాల ప్యాకెట్లు వేసి వస్తున్న బులోరా వాహనం క్లీనర్ అశోక్ (22) గమనించి బులోరా వాహనాన్ని పక్కకు నిలిపి అశోక్ బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశాడని తెలిపారు, వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వీరిద్దరిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్ఐ రమేష్ వెల్లడించారు, అశోక్ ది కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన వాడని, బులోరా డ్రైవర్ నరసింహ 100 డయల్ కు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ ఆంజనేయులుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు, మృదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

## - 14 తులాల బంగారం, రూ 1,50వేలు మాయం - జడ్చర్లలోని రంగారావు తోట ప్రాంతంలో ఘటన
## - కేసు నమోదు చేసి క్లూస్ టీంతో విచారణ చేపట్టిన పోలీసులు





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఇంట్లో ఉన్న 14 తులాల బంగారు నగలతో పాటు రూ.లక్ష 50 వేల నగదును అపహరించిన సంఘటన శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల పట్టణంలోని రంగారావు తోటలో నివసిస్తున్న విభూషణ్ రెడ్డి శనివారం తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లోని తన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. శుభకార్యం ముగించుకొని రాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకోగా ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఇంట్లోని బీరువా లో ఉన్న వస్తువులను చిందరవందరంగా వేసి ఉండటాన్ని గమనించి ఇంట్లో చోరీ జరిగినట్టు గ్రహించానని, వెంటనే జడ్చర్ల లోని పోలీసులకు సమాచారం అందించినట్టు ఇంటి యజమాని విభూషణ్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా చోరీ జరిగిన ఇంటికి పోలీసులు చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. విభూషణ్ రెడ్డి పిర్యాదు మేరకు పట్టణ సిఐ రమేష్ బాబు ఘటన స్థలాన్ని పరిశీలించి జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీం ని రప్పించి చోరీకి పాల్పడ్డ దుండగుల ఆధారాల కొరకు అన్వేషించారు. అనంతరం ఈ ఘటనపై పట్టణ సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ ఇంటి యజమానులు ఇంట్లో విలువైన బంగారం నగలు ఉన్న విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఇంటి బయట తలుపుకు మాత్రమే తాళం వేశారని లోపలి తలుపులను అలాగే ఉంచడంతోపాటు బీరువాతాళాలు దానికే వదిలేయడం వల్ల నిందితులకు చోరీ చేయడం సులవయ్యిందని తెలిపారు. ఈ చోరీ తెలిసిన వారి పని అయి కూడా ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ చోరీలో ఇంటి దొంగలు ఎవరైనా ఉన్నారా..? లేక పాత నేరస్థులు ఎవరైనా ఉన్నారా.. అనే కోణంలో క్షుణ్ణంగా విచారణ చేపడుతున్నామని, వీలైనంత తొందరగా నిందితులను పట్టుకొని చట్ట ప్రకారం శిక్షిస్తామని సీఐ తెలిపారు. అదే విధంగా పట్టణ ప్రజలు ఊర్లకు వెళ్లాల్సి వస్తే తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, పట్టణంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా జడ్చర్లలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని, పోలీసుల నిఘా లోపమే అందుకు కారణమని పట్టణ ప్రజలు ఆరోపిస్తుండటం గమనార్హం.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**అచ్చంపేట అర్బన్, మేజర్ న్యూస్ :** ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు గోపాల్పేట్ మండల్ బుద్ధారం గండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భారత గణిత శాస్త్ర పితామహుడైన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి ఆరోగ్యం మాట్లాడుతూ ప్రపంచ గణిత మేధావి, గణిత శాస్త్రం మాంత్రికుడు, సహజ గణిత పండితులు, భారతదేశ కీర్తి ప్రతిష్టల్ని ప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసి ,1729 సంఖ్యను తన పేరుకు సింబల్‌గా మార్చుకున్నాడని వారు తెలిపారు అదేవిధంగా విద్యార్థినీలు గణితంలో చిత్రీకరించిన చిత్రాలను వారు పరిశీలించారు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ఎస్ వి పి జానకి, ప్రసన్న, హరిత, శ్రీలత, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.












**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భారత గణిత శాస్త్ర పితామహుడైన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు నివాళులు అర్పించారు, ఇంచార్జి ప్రిన్సిపాల్ వేణు, సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు మాట్లాడుతూ ప్రపంచ గణిత మేధావి, గణిత శాస్త్రం మాంత్రికుడు, సహజ గణిత పండితులు, భారతదేశ కీర్తి ప్రతిష్టల్ని ప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసి ,1729 సంఖ్యను తన పేరుకు సింబల్ గా మార్చుకున్నాడని వారు తెలిపారు, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, రమాకాంత్, మల్లేష్, బాల్ రాజ్ ,లక్ష్మీకాంత్, రాజేష్, భీమేష్, గిరిబాబు, నయూమ్ ,లక్ష్మయ్య ,సంతోష్ గౌడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











**మహబూబ్ నగర్ విద్యాభిభాగం మేజర్ న్యూస్:** భారతదేశం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బ్రైట్ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి గణితంలో మంచి మెలకువలు సాధించాలన్నారు. పాఠశాల దశ నుంచే గణితం పై పరిపూర్ణ జ్ఞానాన్ని సంపాదించాలి అన్నారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులకు విద్యార్థిని, విద్యార్థులు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం ఓం ప్రకాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో పోలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీ రామానుజన్ జయంతి సందర్భంగా, గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత నమూనాలను పొలైట్ మోడల్ స్కూల్ విద్యార్థుల చేత ప్రదర్శించడం జరిగింది. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా కౌకుంట్ల లో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత బోధనలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులు ఉపయోగించినప్పుడే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ అన్నారు. అదేవిధంగా ఎక్కువమంది విద్యార్థులు గణితం అంటే మహా కఠినమైన సబ్జెక్టు, సూత్రాలు నిర్వచనాలు తెలిస్తే దీనంత సులభమైనది ఇంకొకటి ఉండదు. సూత్రాలు తెలిస్తే లెక్కలు సులభమే అని పొలైట్ మోడల్ స్కూల్ లెక్కల మాస్టర్ శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి, పోలైట్ మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ కథలయ్యా యాదవ్,వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, పెద్దలు సాంబశివుడు, శివకుమార్, కౌకుంట్ల మండల యువకులు, పోలైట్ మాడల్ స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా సాధించి,ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గణిత రంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయం అన్నారు.సంఖ్యా సిద్ధాంతానికి రామానుజన్ సేవ అమోఘమైనది అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత సంబంధ అంశాలతో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి,హరి శంకర్, కురుమూర్తి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని గణిత అధ్యాపకులను శాలువతో మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గణితం నాగరికతకు అద్దం లాంటిదని భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు అమ్మ వంటిదని అందుకే గణితాన్ని సైన్సులకు మహారాణిగా పిలుస్తారని, గణితం లేకుండా ఈ సమాజం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని, అన్ని సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు ఉపకరిస్తూ ముందుకు వెళ్లడానికి గణితం ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ గీతాదేవి మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు పరిశోధకులు పుణికిపుచ్చుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఐఐటీ-నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని ,వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, సతీష్ రెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25న చెస్ అసోషియేషన్ ఎన్నికలు, ఓపెన్ టోర్నమెంట్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రస్థాయి డెమోక్రటిక్ చెస్ డెవలప్‌మెంట్ కమిటి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చెస్ అసోషియేషన్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఆనంద్ బాబు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ వార్డు పరిధిలో శ్రేష్ఠ చెస్ అకాడమి కార్యాలయంలో ఈ నెల 25వ తేదిన (సోమవారం) ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని చెస్ క్రీడా కారులు ఫిడె ఐడి కలిగి 25 దాటినవారు ఎన్నికల్లో వివిధ పదవులకోసం పోటీ చేయవచ్చు అని ఆనంద్ బాడు తెలిపారు. ఈ అసోషియేషన్ ఎన్నికలతోపాటు అదే రోజు అన్ని విభాగంలో **(U-8, U-12, U-16 & Open)** చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చెస్ అసోషియేషన్ ఎన్నికల నిర్వాహణ కోసం రాష్ట్రస్థాయి బాధ్యులు అమిత్‌పాల్, దయాబెటి, రాజశేఖర్ రెడ్డి, సమీర్ కుమార్, కంది రవి, బొల్లం సంపత్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మిగిత వివరాల కోసం 9966137908 సంప్రదించాలని కోరారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



అన్నరంతాండాలో అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సర్పంచ్ రంగానాయక్

**పానగల్ (మేజర్ న్యూస్):** గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి కొనసాగించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ సూచించారు. శుక్రవారం మండలంలోని అన్నారం తండా, గోప్లాపూర్, చింతకుంట గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలు సేగ్రిగేషన్ షెడ్లను ఆయన పరిశీలించారు, పంచాయతీ కార్యాలయాలలో గ్రామపంచాయతీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ అన్నారం తండాకు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ రంగానాయక్ పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అదనప కలెక్టర్ సంచిత్ గంగ్వార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు, పానగల్ మండలంలో నలుగురు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించి రెగ్యులరైజ్ చేసే దానిపై వారి పనితీరును పరిశీలించడం జరిగిందని తెలిపారు, కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం, ఏపీవో కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### - జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల



బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్న జిల్లా 1098 నిర్వాహకరాలు ప్రమీల

**తెలకపల్లి మేజర్‌న్యూస:** బాలల హక్కుల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని వారి హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కమ్మ రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుల్తాన్, ఉప సర్పంచ్ జానకిరామ్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి వార్డు సభ్యులు, షీటీం , కోనేరు, డిసిపి నిర్వాహకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థను రహస్యం చేస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెబుతాం

### - టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్



**పాలమూరు మెజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థను అపహస్యం చేస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర పడిందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీ ఎంపీలను అకారణంగా పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడం పట్ల ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం చట్టాలు రూపొందించే పార్లమెంటులో ప్రజల తరఫున పనిచేసే ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడం సరైంది కాదన్నారు. బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా 146 మందిని సస్పెండ్ చేయడం దుర్మార్గ ఉన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో బిజెపి ప్రభుత్వం గత 10 ఏండ్లలో మతతత్వ విధానాన్ని అవలంబిస్తుందని దేశ ప్రజలను చీల్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. భారతదేశ అస్తిత్వాన్ని మంటగలిపి ప్రయత్నం చేస్తున్న బీజేపీ విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాస్వామ్య వాదులంతా ఒక్కటై బిజెపిని చిత్తగా ఓడించాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని చట్టాలను రక్షించేందుకు ప్రజలంతా ఒక్కటి కావాలని కోరారు. భారతదేశాన్ని కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పీ వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, అమరేందర్ రాజు ,రాఘవేందర్ రాజు, సిరాజ్ కాద్రి, సాయిబాబ, రాములు యాదవ్ ,రామస్వామి, సిపిఐ నాయకులు పరమేశ్వర్ గౌడ్, బాలకిషన్ సురేష్ పాల్గొన్నారు.

## భూమి కలిగిన రైతులందరికీ మెంబర్షిప్ ఇస్తాం

### - పదిమంది వీధి వ్యాపారులకు రుణాలు అందజేత - పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి, ఊరుకొండ మండలాలకు చెందిన భూమి ఉన్న రైతులందరికీ మెంబర్షిప్ ఇస్తామని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు, పి ఎస్ సి ఎస్ పరిధిలో ఉన్న రెండు మండలాల రైతులందరికీ మెంబర్షిప్ ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని జనార్ధన్ రెడ్డి తెలిపారు, అదేవిధంగా పది మంది వీధి వ్యాపారులకు 23 లక్షల 50 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు, విధి వ్యాపారులు తమ రుణాలను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్ లు రాము నాయక్, బన్నె శ్రీను, శ్రీనివాస్ రావు, దేశం పుల్లా రెడ్డి, వెంకటయ్య, ఫరీద్, సీఈవో వెంకట్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి : జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డిఆర్‌డిఓ, సెర్ప్ జిల్లా వైద్యశాఖ సంయుక్తంగా స్వస్త వా క్యాన్సర్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సందర్శించి ఆమె మాట్లాడారు. బీడీ పరిశ్రమపై ఆధార పడ్డ కుటుంబాలలో ప్రతిరోజు పొగాకుతో బీడీలు తయారీ చేసే మహిళలలో క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంది.కావున ఇలాంటి క్యాన్సర్ వైద శిబిరాలను బీడీ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచిం చారు. స్వస్థత కేర్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ చతుర్వేది మాట్లాడుతూ బీడీలు తయారు చేసే మహిళా కార్మికులకు మూడు రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని, వాటిలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భముక్క క్యాన్సర్ లు వస్తాయని వీటిని గుర్తించేందుకు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద బీడీ కార్మికులు పొగాకు వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని అందుకే స్వస్తవ క్యాన్సర్ కేర్ సంస్థ ద్వారా ఉచితంగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బీడీ మహిళా కార్మికులు ఇలాంటి ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాలలో పరీక్షలు చేసుకుని ఒకవేళ క్యాన్సర్ నిర్ధారణ అయితే వారికి ఉచితంగా చికిత్సతో పాటు మందులు కూడా అందజేస్తామని ఆయన తెలిపారు.వచ్చే సంవత్సరం జనవరి 3న దేవరకద్రలో ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి యాదయ్య, డిఆర్డిఓ అదనపు పిడి శారద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాహుల్, టిఎఫ్ టి యు కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయిజ మండల కుటుకనూరు గ్రామ రేషన్ డీలర్ పై కేసు నమోదు

### - పది క్వింటాల 46 కేజీల రేషన్ బియ్యంను ప్రక్కదోవ పట్టించిన డీలర్





**అయిజ మేజర్ రూరల్ :** అయిజ మండలం కుటుకనూరు గ్రామంలో గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ఎండి అస్మత్ బేగం భర్త సద్దాం రేషన్ షాప్ లో వచ్చిన బియ్యమును అక్రమంగా పక్కదోవ పట్టించినందుకు గాను గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ సూచన మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు పంచనామ నిర్వహించి వివరాలు సేకరించి పోలీసు వారిచే 6ఎ కేసు నమోదు చేయించారు. రేషన్ డీలర్లకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పలు సూచనలు చేశారు ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను పక్కదో పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారి వెంట పంచాయతీ సెక్రెటరీ ఉన్నారు.